

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య

కేటీఆర్‌ను కలిసి బీఆర్ఎస్‌వీ శ్రేణులు

అయిజ, జనవరి 3 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను బీఆర్ఎస్ వీ జిల్లా శ్రేణులు శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను కలిసినట్లు బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య చెప్పారు.

కేటీఆర్‌ను కలిసి వారిలో బీఆర్ఎస్ వీ మండల అధ్యక్షుడు మత్తాలి, మాజీ పట్టణ అధ్యక్షుడు కుర్వ వీరేశ్, తులసీగౌడ్ తదితరులు ఉన్నారు.

ప్రతి విద్యార్థిని ఉన్నత లక్ష్యాలు సాధించాలి

విద్యార్థినులకు మెటీరియల్ అందజేస్తున్న ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల, జనవరి 3 : ప్రతి విద్యార్థిని చదువుకొని ఉన్నత లక్ష్యాలు సాధించాలని గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో హెల్పింగ్‌హ్యాండ్స్ చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థినులకు స్టడీ మెటీరియల్‌ను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాలను చదువులో ముందు ఉంచడానికి ఇలాంటి దాతలు మరికొంత మంది ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 3వేలమంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం సంతోషకరమైన విషయమని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్,హెల్పింగ్‌హ్యాండ్ వ్యవస్థాపకులు మమత, రత్న సింహారెడ్డి, సభ్యులు సుదర్శన్‌రెడ్డి, అశోక్ రెడ్డి, కృష్ణవర్ధన్‌రెడ్డి, విజయ్‌కుమార్,విష్ణు ఆచారి, వెంకటేశ్, మహేశ్ పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నతరాలు

మహిళల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహోన్నతరాలు సావిత్రీబాయి పూలే అని ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతు, కౌన్సిలర్లు మురళి, కృష్ణ, శ్రీను నాయకులు బండారి భాస్కర్, గడ్డం కృష్ణారెడ్డి, వేణుగోపాల్, రామన్‌గౌడ్, విజయ్‌కుమార్, రాజశేఖర్, గోవిందు, ఆనంద్, కుర్మన్న, ధర్మనాయుడు, రమేశ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్

పెబ్బేరులో మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న అదనపు కలెక్టర్

పెబ్బేరు, జనవరి 3 : మున్సిపాలిటీలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ శుక్రవారం పర్యటించారు. పట్టణంలో అమలు చేస్తున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. స్థానిక పీహెచ్‌సీని పరిశీలించారు. దవాఖానకు కావాల్సిన వసతుల గురించి డీఎంహెచ్‌వో శ్రీనివాసులును అడిగి తెలుసుకున్నారు. అక్కడే నిర్మాణంలో ఉన్న మున్సిపాలిటీ షాపింగ్ కాంప్లెక్స్ పురోగతి గురించి చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్ చైర్మన్ కర్రెస్వామి ఆయనకు వివరించారు. నిర్మాణ దశలో ఉన్న కూరగాయల మార్కెట్ కాంప్లెక్స్‌ను పరిశీలించి, దాని చుట్టూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనర్ గణేశ్ బాబు, కౌన్సిలర్లు ఎల్లారెడ్డి, పార్వతి, పీఆర్ ఏఈ చంద్రశేఖర్, మార్కెట్ కార్యదర్శి అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

అందరికీ న్యాయ సేవలు అందించడమే లక్ష్యం

చట్టాలపై అవగాహన కల్పిస్తున్న జడ్జి సునీత

- జిల్లా జడ్జి సునీత

వనపర్తి టౌన్, జనవరి 3: సమాజంలోని ప్రజలందరికీ న్యాయ సేవలు అందించడమే న్యాయ సేవాధికార సంస్థ లక్ష్యమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్ సునీత అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పారా లీగల్ వలంటీర్ల శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జడ్జి వి.రజిని, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు మోహన్‌కుమార్‌యాదవ్, సీనియర్ న్యాయవాది నాగేశ్వర్, కౌన్సిల్ సభ్యులు కృష్ణయ్య, శ్రీనివాసాచారి, ఉత్తరయ్య, ఎం.శ్రీదేవి, రఘు, పారా లీగల్ వలంటీర్లు, ఆశ వర్కర్లు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, **MOHD OMER QUADRI** S/o **MOHAMAD ABDUL AKBAR HUSSAIN** H.No:19-61/1, Maruthinagar Colony, Achampet, Nagarkurnool Dist., I have changed my name from **MOHAMAD UMAR KHADRI** S/o **MOHAMMED ABDUL AKBAR HUSSAIN** vide affidavit date 04-10-2024 before Rajender Advocate & Notary, Achampet. **Passport No.W5059604.**

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

క్రీడలతోనే మానసికోల్లాసం

- అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

అయిజ, జనవరి 3 : యువతకు క్రీడలతోనే మానసికోల్లాసం కలుగుతుందని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. శుక్రవారం పట్టణంలోని తిక్కవీరేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని క్రీడా మైదానంలో సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు సంకాపురం రాముడు, కౌన్సిలర్ సీఎం సురేశ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న అయిజ ప్రీమియర్ (ఐపీఎల్) లీగ్ సీజన్ –9 క్రికెట్ టోర్నీని నిర్వహిస్తున్నారు. ఈ పోటీలను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు ఎంతో అవసరమన్నారు. పాఠశాల, కళాశాల స్థాయిలో జరిగే క్రీడల్లో పాల్గొని ప్రతిభను కనబర్చాలన్నారు. అంతకుముందు పట్టణంలోని తిక్కవీరేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దేవన్న, బీఆర్ఎస్ నాయకులు వావిలాల రంగారెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ చిన్న హన్మంతు, చాంద్‌నాయక్, భద్రయ్య, కౌన్సిలర్లు, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా ఉంటా..

అలంపూర్ నియోజకవర్గంలో బాధిత కుటుంబాలకు ఎల్లవేళలా అండగా నిలుస్తామని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. శుక్రవారం అయిజ నుంచి అలంపూర్ చౌరస్తాకు వెళ్లేదారిలోనే అయిజ మున్సిపాలిటీ పరిధిలోని తుపత్రాలకు చెందిన బాధిత కుటుంబ సభ్యులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వావిలాల రంగారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



అయిజ : ఐపీఎల్ – 9 క్రికెట్ టోర్నీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విజయుడు

ప్రజల వెన్నెంటే ఉంటా..

అలంపూర్ చౌరస్తా, జనవరి 3 : ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు నిరంతరం ప్రజల వెన్నెంటే ఉంటానని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. శుక్రవారం మండలంలోని అలంపూర్ చౌరస్తాలో సీఎంఆర్ఎఫ్ ఎల్‌వోసీలను బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పరమేశ్వర్‌రెడ్డి, రంగారెడ్డి, రాంబాబు, మన్సూర్, వెంకటేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

పెద్దమందడి, జనవరి 3: మండలంలోని పామిరెడ్డిపల్లి గ్రామానికి పానుగంటి పెంటయ్య (55) అనంతపురం జిల్లా రైల్వే స్టేషన్‌లో అనుమానాస్పద స్థితిలో రైలు పట్టాలపై పడి మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పానుగంటి సురేశ్ అనంతపురం వెళ్లి రైల్వే స్టేషన్‌లో ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఆయన కథనం ప్రకారం పెంటయ్య కుటుంబం కూలీ పనుల నిమిత్తం వెళ్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం జిల్లా రైల్వే స్టేషన్‌లోని పట్టాలపై అనుమానాస్పదంగా రైలు కింద పడి మృతిచెందినట్లు చెప్పాడు. వలస కూలీ తీసుకెళ్లి మేస్త్రీతో అక్కడున్న పోలీసులతో మాట్లాడి ఆకుటుంబాన్ని ఆదుకోవాలని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఆయన చెప్పారు. మృతునికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నట్లు చెప్పారు.

యువకుడు అదృశ్యం: కేసు నమోదు

గోపాల్‌పేట, జనవరి 3 : యువకుడి అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై నరేశ్ కుమార్ కథనం మేరకు మండలంలోని ఏదుట్ల గ్రామానికి చెందిన గుడ్ల కురుమూర్తి కుటుంబసభ్యులతో కలిసి హైదరాబాద్ వెళ్లేందుకు గత నెల 31న గోపాలోపేట బస్టాండ్‌లో బస్ కోసం వేచి ఉండగా, అతడి పెద్ద కుమారుడు రాకేశ్ (20)బస్టాండ్‌లో అదృశ్యమయ్యాడు. అతడికి చిన్నతనం నుంచి మాటలు రావు, మతిస్థిమితం సరిగా లేదు. ఆచూకీ లభించకపోవడంతో శుక్రవారం తండ్రి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

అమరచింత, జనవరి 3 : రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు ఎస్సై సురేశ్ తెలిపారు. గత మంగళవారం మస్తీపూర్ క్రాస్‌రోడ్డు వద్ద రోడ్డు ప్రమాదంలో మండలంలోని చంద్రఘడ్ గ్రామానికి చెందిన నల్లారెడ్డికి బలమైన గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ప్రైవేట్ దవాఖాన తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్టుగా ఎస్సై తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించి ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లుగా తెలిపారు.

విద్యావ్యవస్థలో మార్పులను తెచ్చిన మహనీయురాలు

- కలెక్టర్ సంతోష్

గద్వాల, జనవరి 3 : భవిష్యత్ తరాల కోసం తమ జీవితాలను త్యాగం చేసి మహిళల విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకొచ్చిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే అని కలెక్టర్ సంతోష్ అన్నారు. కలెక్టరేట్‌లో విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమంలో గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్‌రెడ్డితో కలిసి సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను అక్షరాస్యతలో ముందంజలో నిలపడం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు.

మహిళలకు అన్ని రంగాల్లో ప్రోత్సహం: ఎమ్మెల్యే

అనంతరం ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేయడంతో పాటు వారిని అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని కలెక్టర్, ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, గద్వాల, అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్లు హన్మంతు, దొడ్డప్ప, డీఈవో అబ్దుల్‌ఘని, అధికారులు రమేశ్‌బాబు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయురాళ్లతో కలెక్టర్, ఎమ్మెల్యే

సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

సన్మానం పొందిన మహిళా ఉపాధ్యాయురాళ్లతో కలెక్టర్, అదనపు కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే

- వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, జనవరి 3: సావిత్రీబాయి పూలేను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకని మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్‌తో పాటు వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్య అతిథులుగా హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లాలోని ప్రతి మండలం నుంచి ఒకరి చొప్పున 15 మంది మహిళా ఉపాధ్యాయురాళ్లను కలెక్టర్, ఎమ్మెల్యే సన్మానించారు.

విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ

వనపర్తి టౌన్, జనవరి 3 : సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని దళిత వాడ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కాంప్లెక్స్ లెవెల్ టీఎల్ఎం కార్యక్రమానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మహిళా ఉపాధ్యాయురాళ్లను శాలువాతో సన్మానించారు. అనంతరం విద్యార్థులకు టై, బెల్టులు ఎమ్మెల్యే అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డీఈవో అబ్దుల్ ఘని, మున్సిపల్ చైర్మన్ మహేశ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్ సుజాత, దిశ కమిటీ సభ్యులు శంకర్‌నాయక్, ఎంఈవోలు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి

అయిజ, జనవరి 3 : అయిజ పట్టణంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడును అయిజ అఖిలపక్ష కమిటీ నాయకులు కోరారు. శుక్రవారం అయిజ పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యేను అఖిలపక్ష కమిటీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించి వినతిపత్రం అందజేశారు. అయిజ పట్టణం దినదినాభివృద్ధి చెందుతున్న దృష్ట్యా అయిజ మండలంతోపాటు పరిసర మండలాల విద్యార్థుల ఉన్నత విద్యను దృష్టిలో ఉంచుకొని డిగ్రీ కళాశాలను ఏర్పాటు ఎంతో అవసరమని వివరించారు. అలాగే జూనియర్ కళాశాలల విద్యార్థినులు, విద్యార్థులకు వసతి గృహాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వంతో చర్చించి డిగ్రీ కళాశాల, వసతి గృహాల ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

కాలేజీ పై చర్యలు తీసుకోవాలి

వనపర్తి టౌన్, జనవరి 3 : సీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం పీడీఎస్‌యూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో కళాశాల యాజమాన్యం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పవన్‌కుమార్ మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లి కండ్ల కోయలోని సీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాల హాస్టల్ విద్యార్థినుల బాత్రూంలో వీడియోలు రికార్డు చేయడాన్ని పీడీఎస్‌యూ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రభుత్వం ప్రత్యేక కమిటీని వేసి నిబంధనలకు విరుద్ధంగా ఉన్న సీఎంఆర్ విద్యా సంస్థలను సీజ్ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున దశలవారీగా ఆందోళనలకు పిలుపునిస్తామన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి సాయికిరణ్, కమిటీ సభ్యులు రాజు, లావణ్య, రమాకాంత్, గణేశ్, ప్రవీణ్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు వితరణ

మల్దకల్, జనవరి 3 : మండలంలోని విఠలాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు చిప్పదొడ్డి గ్రామానికి చెందిన శేషాద్రినాయుడు తేజ సింహా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు వితరణ చేశారు. శేషాద్రినాయుడు కుమారుడు కీ.శే. తేజ సింహా నాయుడు జయంతి పురస్కరించుకొని విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు వితరణ చేసినట్లు తెలిపారు. ఈఏడాది పదోతరగతి ఫలితాల్లో 10కి 10 మెరిట్ వచ్చిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతి ఇస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పురుషోత్త రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

గద్వాల అర్బన్, జనవరి 3 : ఆటోడ్రైవర్లు ఆటోలను నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని సీఐ టంగుటూరి శ్రీను పేర్కొన్నారు. ఎస్సీ తోటశ్రీనివాసరావు ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ ఇన్‌స్టిట్యూట్ ఆవరణలో ఆటోడ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఆటోలో ప్రయాణించే వారితో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు. మద్యం తాగి ఆటోలను నడపడం, నిర్లక్ష్యంగా రోడ్ల పై ఇష్టానుసారంగా ఆటోలను నిలిపి ఇతర వాహనాలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో టౌన్ ఎస్సై కల్యాణ్ కుమార్, ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు ఉన్నారు.

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి

వనపర్తి టౌన్, జనవరి 3 : సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ముఖ్య అతిథిగా హాజరై మహిళా అధ్యాపకురాళ్లను సన్మానించారు. జిల్లా కేంద్రంలోని చిట్యాల, బాలుర ఉన్నత పాఠశాల, గాయత్రి వృత్తివిద్య కళాశాల, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించి మహిళా ఉపాధ్యాయినులను శాలువాలతో సత్కరించారు.

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో..

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే మేఘారెడ్డి సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో మహనీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పాఠశాలకు కంప్యూటర్ల వితరణ

జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, నాయకులు ప్రేమ్‌నాథ్‌రెడ్డి 5 కంప్యూటర్లు వితరణ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పలుస రమేశ్‌గౌడ్, కౌన్సిలర్లు కంచెరవి, పరంజ్యోతి, ఇమ్రాన్, గిరి, పాషా, ఉపాధ్యాయుడు కవిరాజు ఉన్నారు.

సావిత్రీబాయి జీవితం ఆదర్శనీయం

ఆత్మకూరు, జనవరి 3: సావిత్రీబాయి పూలే జీవితం మహిళలందరికీ ఆదర్శనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ గాయిత్రీయాదవ్ అన్నారు. శుక్రవారం పూలే జయంతిని పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు కూడా సావిత్రీ బాయి పూలే అని వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ గోపాల్ అధ్యక్షతన, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ భాగ్యవర్ధన్‌రెడ్డి నేతృత్వంలో మహిళా అధ్యాపకులను సన్మానించారు. పట్టణంలోని ఎంపీపీఎస్‌లో మహిళా ఉపాధ్యాయురాళ్లను హెచ్ఎం బాలస్వామి, ఉపాధ్యాయులు రియాజుద్దీన్, కిరణ్ సత్కరించారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

గోపాల్‌పేట, జనవరి 3 : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సావిత్రీబాయి పూలే అని పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు చెన్నపద్మ అన్నారు. మండలకేంద్రంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు విజయ, రమాదేవి, సునీతాదేవి, ప్రవీణ, మహేశ్వరీ, లక్ష్మి, దివ్య పాల్గొన్నారు.

మల్దకల్ జెడ్పీ పాఠశాలలో సీనియర్ టీచర్లను సన్మానిస్తున్న ఎంఈవో

కొత్తకోట మండలంలో..

కొత్తకోట, జనవరి 3 : మండలంలోని చౌరస్తాలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్ ఆధ్వర్యంలో మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, సీడీసీ మాజీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, కౌన్సిలర్లు నాగన్న, అయ్యన్న, రవీందర్‌రెడ్డి,మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, లక్ష్మీకాంత్ రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, జిల్లా నాయకులు శ్రీనివాస్, మున్సిపల్ కోఆప్షన్ వసీంఖాన్, పట్టణ కార్యదర్శి వికాస్, మహేశ్, యూత్ అధ్యక్షుడు పసువుల నెహ్రూ, రవీందర్‌రెడ్డి, రాజు, కటిక శ్రీను, నాగబాబు, యూత్ నాయకులు వినోద్ సాగర్, కిరణ్, నాగేశ్వర్‌రెడ్డి, కుమార్ పాల్గొన్నారు.

వడ్డేపల్లిలో డిగ్రీ కళాశాలలో..

వడ్డేపల్లి, జనవరి 3 : సావిత్రీబాయి జయంతిని పురస్కరించుకొని శాంతినగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఓబులేశు మాట్లాడారు. అదేవిధంగా రామాపురం పాఠశాలలోనూ సావిత్రీబాయి జయంతిని ఘనంగా నిర్వహించి మహిళా ఉపాధ్యాయులు రాధాలక్ష్మి, గౌరి, లక్ష్మి తదితరులను సన్మానించారు.

అయిజ మండలంలో..

అయిజ, జనవరి 3 : స్త్రీ విద్య కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే అని జీహెచ్ఎం సోమశేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఉత్తనూర్ జెడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం సావిత్రీబాయి జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి జీహెచ్ఎం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో వ్యాసరచన పోటీలు..

సావిత్రీబాయి జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రీబాయి పూలే జీవిత చరిత్ర అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులను ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రాజేందర్ అందజేశారు. అనంతరం మహిళా అధ్యాపకురాళ్లను సన్మానించారు.

అమరచింత మండలంలో..